ఈఆర్‌ఓలు అప్రమత్తంగా ఉండాలి :కలెక్టర్ లక్ష్మీషా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఎలక్ట్రోరల్ నమోదు, తొలగింపులపై ఎలాంటి తప్పిదం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఈఆర్వోలు పూర్తి బాధ్యతగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనలను అనుసరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి. లక్ష్మీషా ఆదేశించారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం, విజయవాడ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.తిరుపతి జిల్లా కలెక్టరేట్‌నుంచి లక్ష్మీషా, జెసి శుభం బన్సల్, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్, డిఆర్‌ఓ పెంచల కిషోర్ హాజరయ్యారు.

పుంగనూరులో..

తగ్గేదేలే.. అంటున్న 'రామచంద్రులు'

'పెద్ద'రికం..'చల్లా' చతురత.. 'బోడె' భరోసా...

త్రిముఖ పోటీతో బరిలోకి ఆ ముగ్గురు

చిత్తూరు జిల్లా పాలిటిక్స్ రాష్ట్ర రాజకీయాలనే శాసిస్తాయి. ఈ జిల్లా నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వారు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి హోదాలో పదవులు అనుభవించారు. నీలం సంజీవరెడ్డి, ఎన్‌టీఆర్, చంద్రబాబునాయుడు, కిరణ్‌కుమార్‌రెడ్డి వంటి వారు ఈ జిల్లా నుంచే విజయం సాధించి ముఖ్యమంత్రులయ్యారు. ఎందరు ముఖ్యమంత్రులు మారినా తాను మాత్రం పక్కాలోకల్ అనే 'పెద్ద' బలం ఇక్కడి రాజకీయాల్లో పదిలంగా ఉంటోంది. ఆ బలమే బలగమై జిల్లాను కనుసైగతో శాసిస్తోంది. ఆయన చెప్పిందే శాసనం, ఆయన మాటే శిరోధార్యం. అధికార పార్టీలో ఉమ్మడి చిత్తూరు జిల్లా పాలిటిక్స్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చుట్టూరా పరిభ్రమిస్తున్నాయి. అయితే పుంగనూరు నుంచి మూడు సార్లు అవలీలగా హ్యాట్రిక్ విజయాలతో దూసుకెళుతున్న పెద్దిరెడ్డికి ఈ దఫా త్రిముఖ పోటీ నెలకొనే పరిస్థితి ఉంది. టీడీపీ నుంచి చల్లా రామచంద్రారెడ్డి బరిలోకి దిగే అవకాశం ఉండగా.. భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపకులు బోడే రామచంద్రయాదవ్ పోటీకి దిగుతున్నారు. దీంతో పుంగనూరు నియోజకవర్గంలో త్రిముఖపోటీ నెలకొనే పరిస్థితి. టీడీపీ నుంచి చల్లాబాబు ప్రాబల్యం.. పెద్దిరెడ్డి పెత్తనం.. రామచంద్రాయాదవ్ పౌరుషం నడుమ అక్కడి పాలిటిక్స్ ఇప్పుడు ముగ్గురు రామచంద్రులు (ఆర్.ఆర్.ఆర్)

ప్రజాశక్తి-పుంగనూరు

'పెద్ద'రికంతో సమన్వయం

ప్రస్తుత అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 2009 సార్వత్రిక ఎన్నికల నుంచి పుంగనూరు నుంచి హ్యాట్రిక్ విజయాలు సాధించారు. అంతకు ముందు పీలేరు నియోజవర్గంలో మూడు సార్లు విజయం సాధించారు. సుధీర్ఘ రాజకీయ అనుభవంతో తన నియోజకవర్గంతో పాటు జిల్లాలోని ఎమ్మెల్యే అభ్యర్థులుగా తన అనుచర వర్గాన్నే గెలిపించుకొనే స్థాయికి చేరారు. తన పెద్దరికంతో అనుచరవర్గాన్ని బలపరుచుకొని జిల్లాలో తనకంటూ ఓ సామ్రాజ్యాన్ని ఏర్పరచుకున్నారు. సమన్వయంతో అటు నాయకులను, ఇటు కార్యకర్తలను సంతప్తి పరిచేందుకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తున్నారు. పెద్దిరెడ్డికి ఉన్న నెట్‌వర్క్, ఆయనకున్న అభిమానుల మధ్య పోటీ పడి గెలవడమంటే సాహసమే అవుతుంది.

చతురత చాటుతున్న 'చల్లా'

సుధీర్ఘ కాలం పాటు రొంపిచర్లకు చెందిన చల్లా రామచంద్రారెడ్డి(చల్లా బాబు) కుటుంబం పీలేరు, పుంగనూరు నియోజకవర్గ రాజకీయాల్లో కీలకంగా ఉంటున్నారు. రొంపిచర్ల మండల ప్రజా పరిషత్‌లో కీలకంగా వ్యవహరించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా చల్లాబాబు పోటీ దాదాపు ఖరారైంది. దీంతో ఆయన గ్రామాల్లో విస్తతంగా పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. గత ఏడాది పుంగనూరు వద్ద జరిగిన అల్లర్ల కేసులో ఆయనను పోలీసులు రిమాండ్‌కు పంపారు. అప్పటిదాకా ఒక లెక్క ఇకపై మరోలెక్క అన్న చందంగా పెద్దిరెడ్డిపై గెలుపే లక్ష్యం అంటూ చల్లారని వేడితో దూసుకుపోతున్నారు. పైగా చల్లాబాబు అనుచరులే అయనకు పట్టుకొమ్మలన్నది బహిరంగం. తన రాజకీయ చతురతతో పెద్దిరెడ్డిపై రాజీలేని పోరాటం చేస్తూ గ్రామాల్లో తిరుగుతున్నారు. పైగా 2024లో గెలుపే లక్ష్యంగా చంద్రబాబు పుంగనూరుపై ప్రత్యేక దష్టి సారించారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

బీసీవై జెండాతో బరిలోకి..

అప్పటి దాకా పక్కింటికి కూడా పరిచయం లేని పేరు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పుంగనూరుకు చెందిన బోడే రామచంద్రాయాదవ్ 2019ఎన్నికల ముందు పొలిటికల్ ఆరంగేట్రం చేశారాయన. 2019ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పుంగనూరు అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ తరువాత జనసేన పార్టీని వీడి మంత్రి పెద్దిరెడ్డిపై అనునిత్యం పోరాటం చేస్తూనే వచ్చారు. ఢీ అంటే ఢీ అనేలా అన్నివిధాల ఎదుర్కొంటూ వస్తున్నారు. ఓ దశలో రామచంద్రాయాదవ్ ఇంటిపై పెద్ద ఎత్తున పుంగనూరులో దాడి జరిగింది. మంత్రికి సంబంధించిన పలు విషయాల్లో ఆయన తీవ్రంగా స్పందిస్తూ ఆరోపణలు చేశారు. దీంతో అందరి దష్టి ఆయనపై మళ్లింది. 2023లో సొంతంగా భారతచైతన్య పార్టీని స్థాపించారు. వైసీపీ, టీడీపీలపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టి రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేపడుతూ పార్టీ కార్యకలాపాలను సాగిస్తున్నారు. పైగా పుంగనూరులో పెద్దిరెడ్డిపై గెలుపే లక్ష్యమని ఆయన పలు సందర్భాల్లో పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పక్షాన ఉంటానని భరోసానిస్తున్నారు. పుంగనూరులో రామచంద్రాయాదవ్ చేపట్టిన కార్యక్రమాలకు పోలీసులు అడ్డుకోవడం అక్కడ పోలీసులతో ఆయన ఎదురొడ్డి నిలచి వరుస కేసులు నమోదైనా వెన్నుచూపకపోవడంతో ఆయన పుంగనూరు పాలిటిక్స్‌లో చర్చనీయాంశంగా మారారు. మరోవైపు పొత్తు పొడిస్తే టీడీపీ, జనసేన, బీసీవై పార్టీ అభ్యర్థిగా రామచంద్రాయాదవ్‌నే ప్రకటిస్తారనే ఊహాగానాలూ లేకపోలేదు.

ఒంగోలుకు 'చెవిరెడ్డి'

ఎంపి అభ్యర్థిగా బరిలోకి .. / వైసిపిలోనూ కుటుంబ రాజకీయాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

టిడిపి, వైసిపిలలో కుటుంబ రాజకీయాలు కొనసాగుతున్నాయి. గత ఎన్నికల్లో పెద్దిరెడ్డి పుంగనూరు ఎంఎల్‌ఎగా, కొడుకు రాజంపేట ఎంపిగా పోటీచేసి గెలుపొందారు. అదే కోవలో చంద్రగిరి ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఒంగోలు ఎంపి అభ్యర్థిగా, తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చంద్రగిరి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా బరిలో దిగనున్నారు. ఎన్నికల్లో పోటీ చేయబోనని, తన కొడుకును తన వారసుడుగా అసెంబ్లీలోకి పంపించాలని చెవిరెడ్డి ప్రచారం. అయితే ఒంగోలులో వైసిపి రాజకీయ పరిణామాల మార్పుల్లో ఊహించని రీతిలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపి అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. రెండుసార్లు 2014, 2019లో చంద్రగిరి ఎంఎల్‌ఎగా గెలుపొందిన చెవిరెడ్డి 2014లో వైసిపి ప్రతిపక్షంగా ఉన్నపుడు జగన్‌కు మద్దతుగా అనేక పోరాటాలు చేసి దాదాపు 80కి పైగా కేసులు పెట్టించుకుని నమ్మినబంటుగా వ్యవహరించారు. 2019లో జగన్ అధికారంలోకి రావడంతో చెవిరెడ్డికి మంత్రి పదవి వస్తుందని అందరూ ఊహించారు. అయితే నాలుగేళ్ల పాటు ప్రభుత్వ విప్‌గా, టిటిడి బోర్డు మెంబర్‌గా తుడా ఛైర్మన్‌గా మూడు పదవుల్లోనూ తనదైన ముద్ర వేసుకుని ఉన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజకీయ సలహాదారుగా రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి కీలకంగా ఉన్నారు. అయితే విజయ సాయిరెడ్డికి వయస్సు పైబడడంతో రానున్న 2024 ఎన్నికల్లో ఆయనను తప్పించి చెవిరెడ్డిని ఆ పదవిలో ఉంచుతారని చర్చ నడిచింది. ఈ నేపథ్యంలోనే ఏడాది క్రితమే తన కొడుకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని చంద్రగిరి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా ప్రకటించారు. తుడా ఛైర్మన్ పదవిని కొడుకుకు వారసత్వంగా ఇచ్చేశారు. తుడా ఛైర్మన్ కావడంతో టిటిడి బోర్డులోనూ చోటు దక్కింది. మోహిత్‌రెడ్డి ఎంపిపి పదవికి రాజీనామా చేశారు. వైసిపిగా ఉన్న యశోదను ఎంపిపిగా ప్రకటించారు. అయితే ఒంగోలులో వైసిపి రాజకీయ పరిణామాల్లో ఎంపిపిగా ఉన్న మాగుంట శ్రీనివాస్‌రెడ్డిని తప్పించి, ఆ స్థానాన్ని చెవిరెడ్డికి ప్రకటించారు. దీంతో ఒంగోలుకు 'చెవిరెడ్డి' వలస వెళ్లనున్నారు. ఈసారి పుంగనూరు ఎంఎల్‌ఎ అభ్యర్థిగా మంత్రి పెద్దిరెడ్డి పోటీలో ఉండగా, కొడుకు రాజంపేట ఎంపిగానే బరిలో ఉండనున్నారు. ఏమైనప్పటికీ వైసిపిలోనూ వారసత్వ రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. తిరుపతిలోనూ సిట్టింగ్ ఎంఎల్‌ఎ భూమన కరుణాకర్‌రెడ్డి కొడుకు భూమన అభినయ్‌రెడ్డిని ఎంఎల్‌ఎ అభ్యర్థిగా ప్రకటించుకున్నారు.

బస కేంద్రానికి దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి సెవన్ హిల్స్ ఆధ్వర్యంలో తిరుపతి పట్నూల్ వీధిలో నిరాశ్రయుల బస కేంద్రంలో లయన్స్ క్లబ్ సభ్యులు కోలా లక్ష్మీపతి తల్లి కోలా బేబమ్మ రెండో వర్ధంతి సందర్భంగా బస కేంద్రంలోని 50 మంది నిరాశ్రయులకు దుప్పట్లు, దుస్తులు వితరణ చేసారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందువరుసలో ఉంటుందని తెలిపారు. తరువాత నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి బెల్లంకొండ సురేష్, సభ్యులు రోహిత్, రామారావు, బసకేంద్ర సిబ్బంది శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అకాడమీ హైట్స్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

అకాడమీ హైట్స్ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ విద్యాసంస్థల అధినేత హిమసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా లక్ష్యం వైపు పయనించాలన్నారు. తమ విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాలలోనూ తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. విద్యార్థుల్లోని సజనాత్మకతను వెలికి తీసేందుకు, వారిలోని ప్రతిభకు పదును పెట్టేందుకు తమ ఉపాధ్యాయ బందం నిరంతరం కషి చేస్తుందన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమంలో పిల్లలు తమ డాన్సులతో ఆహుతులను అలరించారు.

శ్రీవారిసేవకుల అత్యుత్సాహం రోజాపై రాజధాని ఒత్తిడి

ప్రజాశక్తి -తిరుమల

మంత్రి రోజాకు తిరుమల కొండపై నిరసన సెగ తగిలింది. శుక్రవారం ఉదయం రోజా తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నారు. అనంతర ఆలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత అమరావతి ప్రాంతం నుంచి వచ్చిన శ్రీవారి సేవకులు ఆమెను చుట్టుముట్టారు. ఆమెతో సెల్ఫీలు దిగుతూనే జై అమరావతి, ఏపీకి ఒకటే రాజధాని, వందేమాతరం అని నినాదాలు చేశారు. జై అమరావతి అని మీరూ చెప్పండి అని రోజాను అడిగారు. అయితే.. రోజా చిరునవ్వులు చిందిస్తూనే 'శ్రీవారి సేవకు వచ్చి ఇదేంది?' అంటూ అక్కడి నుంచి ముందుకు సాగారు. సేవకులను వెంటనే తిరుమల నుండి పంపేయాలని ఈఓ ఆదేశించారు.

పరిశుభ్రతకే తొలి ప్రాధాన్యం : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి పుణ్యక్షేత్రంలో పరిశుభ్రతకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని పారిశుధ్య సిబ్బందికి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ సూచించారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 5 గంటల నుండి నగరంలోని 23, 24, 25, 28 వార్డుల మస్టర్ పాయింట్ల వద్ద, న్యూ బాలాజీ కాలనీ డ్రైవర్ల మస్టర్ పాయింట్ల వద్ద హాజరు పట్టికను పరిశీలించారు. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయకుండా కట్టడి చేయాలని, ముఖ్యంగా పారిశుధ్య సిబ్బంది సకాలంలో నిర్ణయించిన సమయానికే ప్రతిరోజూ ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించాలన్నారు. అలిపిరి ఫుట్‌పాత్ వద్ద వున్న చిరు వ్యాపారులు ప్రజలకు ఇబ్బందులు కల్గించేలా వుండరాదని, నిషేధించిన కవర్లను అమ్మితే చర్యలు తప్పవన్నారు. స్విమ్స్ సర్కిల్ వద్ద ఉన్న ఒక హోటల్లోకి వెళ్లి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

'అన్యమతస్థుల' పై చర్చించి నిర్ణయం

డయల్ యువర్ ఈఓలో ధర్మారెడ్డి

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల క్షేత్రంలో అన్యమతస్థులు అడుగు పెట్టాలంటే కొన్ని నియమ నిబంధనలున్నాయన్న సంగతి తెలిసిందే.. తాజాగా టీటీడీ ఈఓ ఎవి ధర్మారెడ్డి తిరుమల శ్రీవారి సేవ విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమల శ్రీవారి సేవకు అన్యమతస్తులకు అనుమతించాలన్న భక్తుల డిమాండ్ ను పరిశీలిస్తామని ధర్మారెడ్డి చెప్పారు. శ్రీవారి సేవ చేసేందుకు ఇతర మతాలకు చెందిన వారికి ఆఫ్ లైన్ ద్వారా అవకాశం కల్పించే విషయాన్ని పరిశీలిస్తామని తిరుమల అన్నమయ్య భవన్ లో డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ప్రకటించారు. నాయుడుపేటకు చెందిన ఒక ముస్లిం భక్తుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. అలాగే ఫిబ్రవరి 16 న రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఒకే రోజు మలయప్పస్వామి సూర్యప్రభ మొదలు ఏడు వాహనాలపై భక్తులకు దర్శనం ఇస్తారన్నారు. నాలుగు మాడ వీధుల్లో ఉండే భక్తులకు పాలు అల్పాహారం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. శనివారం నుంచి తిరుమలలో ధార్మిక సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. 57 మంది పీఠాధిపతుల సలహాలు సూచనలు తీసుకొని హిందూ ధర్మ ప్రచారం చేస్తామన్నారు.

తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే వేలాది మంది భక్తులకు టెండర్ల ప్రక్రియను నిలిపివేసి, మిల్లర్ల ద్వారా నాణ్యమైన బియ్యం సేకరించి అన్నప్రసాదాలు అందిస్తున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు టీటీడీ వంటశాలలు, హోటళ్లు, స్థానికులకు ఎల్.జి పైపులైన్ ద్వారా గ్యాస్ అందించేందుకు బోర్డు సమావేశంలో చర్చించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ ఈవో భక్తులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

జపాన్‌లో మెరిసిన శ్రీసిటీ

ప్రజాశక్తి-వరదయ్యపాలెం

దేశంలోని ప్రముఖ పారిశ్రామిక నగరం శ్రీసిటీ. గత వారం జపాన్‌లోని టోక్యోలో జరిగిన ఆటోమోటివ్ వరల్డ్-2024లో పాల్గొని, ప్రపంచ స్థాయిలో ప్రధాన వ్యాపార గమ్యస్థానంగా తన ప్రాధాన్యతను చాటుకుంది. ఆటోమోటివ్ సాంకేతికతకు సంబంధించి ఆసియాలో అతిపెద్ద ఈ ఎగ్జిబిషన్ (16వ ఎడిషన్) లో పారిశ్రామిక దిగ్గజాలు, ఆవిష్కర్తలు, ఔత్సాహికులను ఒకచోట చేరి ఆటోమోటివ్ రంగ భవిష్యత్తు ప్రణాళికలు, తాజా పురోగతి పై చర్చించారు.ఎలక్ట్రిక్ వాహనాలు, అటానమస్ డ్రైవింగ్, కనెక్టడ్ కార్ల అత్యాధునిక పురోగతిని ఈ కార్యక్రమంలో ప్రదర్శన ఇచ్చారు. దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా , పలు ప్రత్యేకతలను హైలైట్ చేస్తూ ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన శ్రీసిటీ స్టాల్ అందరి దష్టిని ఆకర్షించింది. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) గోపి కష్ణ స్టాల్ సందర్శకులకు శ్రీసిటీ అగ్రశ్రేణి మౌళిక సదుపాయాలు, వేగవంతమైన అభివద్ధిని, శ్రీసిటీ హబ్‌లో తయారీ యూనిట్లను స్థాపించడం వల్ల కలిగే వివిధ ప్రయోజనాలను వివరించారు. ఆటోమోటివ్ వరల్డ్-2024లో తమ భాగస్వామ్యం విజయవంతమైందంటూ శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో వ్యాఖ్యానించారు.

శివాలయంలో భద్రతా వైఫల్యం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మరోసారి భద్రతా వైఫల్యం బయటపడింది. భద్రతా సిబ్బంది కనుగప్పి ఓ తొమ్మిదో తరగతి విద్యార్థి ఆలయ ప్రాంగణంలోకి చొరబడ్డాడు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి పోతే..దర్శనం, పూజాధికార్యక్రమాలు పూర్తయిన తర్వాత గురువారం రాత్రి తొమ్మిది గంటలకు యధావిధిగా మూత వేశారు. ఈ క్రమంలో ఆలయ మూడో గేటు నుంచి గోడ వద్ద ఉంచిన నిచ్చెన సాయంతో ఓ విద్యార్థి ఆలయ ప్రాంగణంలోకి చొరబడ్డాడు. దాదాపు అర్ధరాత్రి రెండు గంటల వరకు ఆలయం ప్రాంగణంలో కలియ తిరిగి తిరిగి అదే గేటు నుంచి బయట పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు ఆ విద్యార్థిని పట్టుకొని వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. అయితే ఆ విద్యార్థి తల్లిదండ్రులపై అలిగి ఆలయంలో తలదాచుకున్నట్లు తెలిసింది. అయినా ఓ విద్యార్థి అర్ధరాత్రి భద్రతా సిబ్బంది కన్నుగప్పి ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో శివలింగాలతో కొందరు ఆలయంలోకి ప్రవేశించడం, ప్రైవేట్ ఆల్బమ్ షూటింగ్ చేయడం ఇలాంటి భద్రతా వైఫల్యాన్ని ఏలెత్తి చూపే ఘటనలు జరిగాయి. తాజాగా మరో ఘటన జరగడంతో ఆలయ భద్రత వ్యవస్థపై ప్రభావం తీవ్రంగా చూపుతోంది.

అడిషనల్ కమిషనర్‌గా చరణ్ తేజ్ రెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

గత ఆరు నెలలుగా ఖాళీగా ఉన్నతిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ పోస్ట్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు భర్తీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది అడిషనల్ కమిషనర్ గా సి చరణ్ తేజ్ రెడ్డిని నియమించారు. ఈయన స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నారు. రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తిరుపతి అడిషనల్ కమిషనర్గా చరణ్ తేజ రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే అడిషనల్ కమిషనర్ అమరయ్యను నియమించిన విషయం తెలిసిందే.

బడ్జెట్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బడ్జెట్ పై ప్రతి ఒక్కరికీ కనీస అవగాహన అవసరమని పబ్లిక్ రిలేషన్ ఆఫ్ ఇండియా నిర్వాహకులు భాగ్య తేజ తెలిపారు. స్థానిక న్యూ బాలాజీ కాలనీ ఆ సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన బడ్జెట్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ అకౌంట్ బడ్జెట్లో సాధారణ ప్రజలపై ఎలాంటి భారాలు వేయకుండా, బడ్జెట్ ప్రవేశ పెట్టారన్నారు. రక్షణ రంగం, సాంకేతిక రంగానికి అధిక నిధులు కేటాయించడం భవిష్యత్తు పరిణామాలకు శుభపరిణామం అన్నారు. ఏదేమైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్ పై సాధారణ ప్రజానీకానికి సైతం అవగాహన అవసరమని, దీని ద్వారా తమకు అవసరమైన వాటిని ప్రభుత్వాలను ప్రశ్నించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సి వాణి, రమాకాంత్ శర్మ, త్రిపుర సుందరి, హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ ఎన్ బి సుధాకర్ పాల్గొన్నారు.

మళ్లీ మొదటికే..!

చిత్తూరు ఎంపిగా రెడ్డెప్ప జీడీనెల్లూరుకు నారాయణస్వామి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో గందరగోళం నెలకొంది. తిరుపతి ఎంపి అభ్యర్థిగా తొలుత ఆదిమూలంను ప్రకటించి, వివాదం నెలకొనడంతో సిట్టింగ్ గురుమూర్తికే అవకాశం ఇచ్చారు. సత్యవేడుకు రాజేష్‌ను ఎంఎల్‌ఎ అభ్యర్థిగా ప్రకటించారు. సర్వేలో నారాయణస్వామి పట్ల వ్యతిరేకత ఉండడంతో అతని కుమార్తె కృపాలక్ష్మికి తొలుత సీటు కేటాయించారు. మంత్రి పెద్దిరెడ్డి జోక్యంతో చిత్తూరు ఎంపి అభ్యర్థిగా నారాయణస్వామిని ప్రకటించారు. సిట్టింగ్ ఎంపి అభ్యర్థి రెడ్డెప్పను జీడీనెల్లూరుకు కేటాయించారు. నారాయణస్వామి అయితేనే టిడిపికి గట్టి పోటీ ఇస్తారని, రెడ్డెప్ప వల్ల కాదని కొందరు సిఎం దృష్టికి తీసుకెళ్లడంతో యథావిధిగా పాత పద్ధతినే కొనసాగించారు. శుక్రవారం విడుదలచేసిన ఆరో విడత జాబితాలో నారాయణస్వామిని జీడీనెల్లూరుకు, రెడ్డెప్పను చిత్తూరు ఎంపి అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించారు. ఏమైనప్పటికీ అధికార వైసిపిలో అభ్యర్థుల ప్రకటనలో తికమక నెలకొంది.

నేడు రేపు తెలుగు గంగ బంద్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి పట్టణంలో శని, ఆదివారంలలో తెలుగు గంగ నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని కమిషనర్ ఆదితి సింగ్ ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి నగరమునకు నీటి సరఫరా చేయు తెలుగు గంగ హెడ్ వాటర్ వర్క్స్ లో నీటిసరఫరాను అభివద్ధి చేయుటలో భాగముగా తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యములో మంగళం వద్ద నూతనముగా నిర్మించిన 30 యం.యల్.డి. ఫిల్టరేషన్ ప్లాంట్ నుండి గ్రావిటీ మెయిన్ నకు ఇంటర్ కనెక్షన్ చేయు పనిని చేపట్లనున్నందున తిరుపతి నగర ప్రజలకు నీటి సరఫరాకు అంతరాయము కలుగుతుందని పేర్కొన్నారు. ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా అత్యవసరమయిన వార్డులలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ట్యాంకర్ల కొరకు వి.సంజీవ కుమార్ (డి.ఇ.ఇ) ఫోన్ 9849907496 (వార్డు నెం.4 నుండి 9 వరకు, వార్డు 30.12, 13), ఎం ఎన్ టి రాజు (డి.ఇ.ఇ) ఫోన్ 9849983061 (వార్డు 10, 11, .25 నుండి 27 వరకు, వార్డు నెం.32, 33), జి.మహేష్ (డి.ఇ.ఇ) ఫోన్ 9949095227 (వార్డు నెం.3, వార్డు నెం.14 నుండి 22 వరకు), ఏ విజయకుమార్ రెడ్డి (డి.ఇ.ఇ) ఫోన్.9949905556 (1, 2, 42, 43 నెం.45 నుండి 50 వరకు) సంప్రదించాలని తెలిపారు.

కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షలివ్వాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుమల హెల్త్ విభాగంలో గురూజీ కంపెనీలో పనిచేస్తున్న విజయ్ కుమార్ శుక్రవారం తిరుమలలో మృతిచెందాడు. విజయ్ కుమార్ కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇచ్చి టీటీడీ ఆదుకోవాలని సిఐటియు నాయకులు టి.సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. విజయ్ కుమార్ కార్మికుడు 15 సంవత్సరాల నుండి మలేరియా విభాగంలో పనిచేస్తున్నాడు.ఆరోగ్య సమస్యతో అశ్విని హాస్పిటల్‌లో చేర్చారు. అయితే ఆరోగ్యం విషమించి మృతిచెందాడు. విజయ్ కుమార్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లడానికి టిటిడి ఉచితంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, మానవతా దృక్పథంతో వారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ పెద్ద మృతిచెందితే ఆ కుటుంబం రోడ్డున పడుతుందన్నారు.

గురుస్వామి రెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి జిల్లా విద్యాశాఖ లో అసిస్టెంట్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గురుస్వామి రెడ్డిని శుక్రవారం తిరుపతి అపుస్మా ప్రవేట్ స్కూల్స్ సంఘ నాయకులు సన్మానించారు. శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి చిత్ర పటాన్ని అంద జేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబుల వెంకటరమణారెడ్డి, హరినాథ్ శర్మ, బి రవీంద్రనాథ్ రెడ్డి, జే రాజేంద్రప్రసాద్ రెడ్డి, వి భాస్కర్ రెడ్డి, ఎస్ భాస్కర్ రాజు, రమణ, ఆర్ఎస్ శ్రీధర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

తిరుమలలో ధార్మిక సదస్సు ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల ఆస్థాన మండపంలో ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధార్మిక సదస్సు ఏర్పాట్లను టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. మఠాధిపతులు, పీఠాధితుల సమావేశంలో కుర్చునేందుకు చేస్తున్న ఏర్పాట్లు, భద్రత, తదితర వాటిని పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఛైర్మన్ వెంట సివిఎస్వో నరసింహ కిషోర్, సిపిఆర్వో డా. టి.రవి, ఈఈ జగన్మోహన్ రెడ్డి, విజివో నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మఠం భూముల్లో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శ్రీ స్వామి హాథీరాంజీ మఠంకు చెందిన భూముల్లో అక్రమంగా నిర్మించిన శాశ్వత కట్టడాలను మఠం అధికారులు తొలగించారు. మఠం ఏఈఓ శ్రీనివాసుల రెడ్డి కథనం మేరకు హథీరాంజీ మఠం డిప్యూటీ కలెక్టర్, ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు ఆదేశాల మేరకు తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామపంచాయతీ లెక్కదాఖల సర్వేనెంబర్ 364, 368లోని చెంచులక్ష్మి కాలనీలో మఠంకు సంబంధించిన భూమిలో కొందరు అక్రమంగా శాశ్వత నిర్మాణాలను చేపట్టారన్నారు. అక్రమంగా నిర్మించిన ఇళ్లను జెసిబితో కూల్చివేశామన్నారు. హథీరాంజీ మఠంకు చెందిన భూములలో అక్రమంగా ప్రవేశించిన, నిర్మాణాలు చేపట్టిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠం సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యాన రైతు సహకార సంఘం కలెక్షన్ సెంటర్ తనిఖీ

ప్రజాశక్తి-పాకాల: దామలచెరువు పంచాయతీ కుక్కలపల్లి నారాయణస్వామి ఉద్యాన రైతు సహకార సంఘం కలెక్షన్ సెంటర్ ను తిరుపతి జిల్లా ఉద్యాన అధికారి బి దశరథ రామిరెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. మామిడి రైతులకు తగిన మెలుకువలపై శిక్షణ ఇచ్చారు. రైతు సంఘాన్ని వృద్ధి చేయడానికి తగిన సలహాలు , సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల ఉద్యాన అధికారి ఎస్ శైలజ, గ్రామ ఉద్యాన సహాయకురాలు దేవకీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వైసీపీ వైఫల్యాలను వివరించాలి: జనసేన

ప్రజాశక్తి -గూడూరు రూరల్: జన సైనికులు గ్రామస్థాయిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వైసీపీ వైఫల్యాలను వివరించాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు పిలుపు నిచ్చారు. చిల్లకూరు మండలం పునగుంట పాలెం గ్రామంలో శుక్రవారం జనంలోకి జనసేన, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించి జనసేన, టీడీపీ అవశ్యకతను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇంద్రవర్ధన్, ఆకుల సుధీర్, హేమంత్, సురేష్, ఈశ్వర్, మహేష్, సునీల్, హరికృష్ణ, సాయి, శివ, వసంత్ పాల్గొన్నారు.

ఘనంగా ఆపస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: స్థానిక ఎంపీపీ మెయిన్ పాఠశాలలో ఆపస్ ఆవిర్భావ దినోత్సవం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం విజయ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆపస్ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల సుబ్రహ్మణ్యం విచ్చేశారు. ఆ సంఘం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాజు దొరస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు గిరిబాబు, నాధముని, తులసి రామ్, రమేష్, శ్రీధర్, చెన్నకేశవ, సురేష్ పాల్గొన్నారు.

కురుగొండ ధనలక్ష్మికి సన్మానం

ప్రజాశక్తి-నాయుడుపేట: వైసిపి తిరుపతి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మిని నాయుడుపేట ఎంపీపీ కార్యాలయంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్ దంపతులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి వైసిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా వైసిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఒట్టూరు రాధా కిషోర్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ పట్టుకోట రఘు లు కురుగొండ ధనలక్ష్మికి శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపిడివోకు పలువురి అభినందనలు

ప్రజాశక్తి -నాయుడుపేట: నూతనంగా నాయుడుపేట ఎంపీడీవో గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ ఉదయం వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సిసి రోడ్లు నిధులు రాలేదని ఫిర్యాదు

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : ప్రభుత్వ నిబంధనల ప్రకారం సిమెంటు రోడ్లు నిర్మించి నాలుగు సంవత్సరాలు అవుతున్నా నిధులు మంజూరు కాలేదని వైసిపి నాయకుడు తమ్మి రెడ్డి శివారెడ్డి జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్టు అధికారికి తెలిపారు. వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ బహిరంగ సభలో అధికార పార్టీ నాయకుడు అధికారులకు చెప్పడం సంబంధిత ఏఈ ని పీడీ శ్రీనివాస్ ప్రసాద్ వివరణ కోరారు. దీనిపై జిల్లా ఈఈ అధికారికి తెలిపి త్వరలో రావలసిన సొమ్మును ఇప్పిస్తామని తెలిపారు.

తిరుపతిని రాజధానిగా చేయాలి: మాజీ ఎంపీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తిరుపతిని ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిగా చేయాలని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ అన్నారు. శుక్రవారం ఆయన ఏపీ రాజధాని అంశంపై మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర రాజధానిగా తొట్ట తొలి తిరుపతిగా అనుకున్నారని అది కాస్త కర్నూలుగా మారిందని, ఆ తర్వాత హైదరాబాద్ తరలిందనీ, అక్కడినుంచి తుళ్లూరు వచ్చిందనీ, నేడు విశాఖ అంటున్నారని చెప్పారు. తిరుపతిని రాష్ట్ర రాజధానిగా చేస్తే ఇటు రాయలసీమ జిల్లాలతో పాటు కోనసీమ, పల్నాడు జిల్లాలకు కూడా ఆమోదయోగ్యమైనని వివరించారు.

'ఎమ్మెల్యే పీఏ సేవలు మరువలేనివి'

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అనుచరుడు (పీఏ) ఎల్ దినేష్ సేవలు మరువలేనివని సత్యవేడు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కొనియాడారు. ఎన్నికల కోడ్ వస్తున్న నేపధ్యంలో శుక్రవారం పీఏ దినేష్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆశీస్సులు అందుకొని రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా దినేష్ ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శాలువాతో సత్కరించి అభినందించారు.

ఎలుకల నివారణకు చర్యలు

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండలంలోని వికృతమాల, అరవి కండ్రిగ, గుడిమల్లం, చెల్లూరు, ఎండి పుత్తూరు, బందారుపల్లి, కొత్త వీరాపురం, మునిలోపేట తదితర గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల పరిధిలోని పంట పొలాల్లో ఎలుకల నివారణకు బ్రో మెడియోలిన్ అనే మందును నూకలు, నూనెతో కలిపి ఎరను తయారు చేసుకునే డెమోన్‌స్ట్రేషన్ విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి కె.షణ్ముగం, వీఏఏ మహేష్, రైతులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని కాపుగున్నేరి రైతు భరోసా కేంద్రం ఆవరణలో శుక్రవారం ఏడీఏ ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణ గురించి రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ధనుంజయ రెడ్డి, శ్రీకాళహస్తి డివిజన్ వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, వి.ఎ.ఎ పావని, రైతులు పాల్గొన్నారు.

ఆలయ భూములకు రక్షణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం చుక్కలనిడిగల్లులో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు చెందిన 42 ఎకరాల భూమిని రక్షణ కల్పిస్తున్నట్లు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన ఆ భూములను పరిశీలించారు. ఇటీవల వచ్చిన తుపాను వల్ల నేలకొరిగిన నీలగిరి చెట్లను తొలగించి వాటిని టెండర్ ద్వారా విక్రయిస్తామని చెప్పారు. దేవస్థానంకు చెందిన మొత్తం భూములకు కంచె ఏర్పాటు చేసి ఆక్రమణలు కాకుండా రక్షిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చుక్కల కిరణ్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి -బాలాయపల్లి: పేద విద్యార్థులకు వెలకట్టలేని సేవలు అందించి నందుకు డివిజన్ స్థాయిలో ఉత్తమ మండల విద్యాశాఖాధికారి అవార్డు గ్రహీత మండల విద్యాశాఖ అధికారి ప్రతాప్ కుమార్ ని, ఉత్తమ డేటా ఎంట్రీ ఆపరేటర్ బాలాభాస్కర్‌ను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉపాధ్యాయులను నిత్య సేవలందించినందున తెలిపారు. అవార్డు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ అయ్య గురుస్వామి పాల్గొన్నారు.

చంద్రగిరి సిఐ రామయ్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి పోలీస్ స్టేషన్ సిఐగా రామయ్య శుక్రవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు పనిచేస్తున్న సిఐ రాజశేఖర్ బదిలీ పై తిరుపతి సైబర్ క్రైమ్ బ్రాంచ్ కు వెళ్లారు. సిబ్బంది కొత్త సిఐ రామయ్యకు పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.

ప్రజల్లో మార్పు తీసుకురావాలి: రిటైర్డ్ జడ్జి

ప్రజాశక్తి - బాలాయపల్లి: ప్రజల్లో మార్పు తీసుకు రావాల్సిన బాధ్యత చదువుకున్న వారిపై ఉందని రిటైర్డ్ జిల్లా జడ్జి గురవ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బహుజన సమాజ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజక వర్గ ఆ పార్టీ ఇన్‌ఛార్జి పోలిపల్లి వెంకటేశ్వర్లు (వెంకన్న), శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబు, చిత్తూరు జిల్లా అధ్యక్షు వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఫుడ్ 'సేఫ్టీ' కరువు!

- యథేచ్ఛగా నాణ్యతలేని ఆహారం విక్రయాలు
- నామమాత్రపు తనిఖీలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

హోటళ్లలో కల్తీ ఆహార విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. వీటిపై నిఘా వేసి తనిఖీ చేసి చర్యలు తీసుకోవాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు నామ మాత్రం గా పట్టీపట్టనట్లు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు. కల్తీ ఆహార విక్రయాలపై వినియోగ దారులు ఫిర్యాదు చేస్తున్నా స్పందించడంలేదు. ఇందుకు రెండు నెలల క్రితం నాయుడుపేట లో ఓ హోటల లో నాణ్యతలేని ఆహారం తిని ఓ కుటుంబం అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైన సంఘటనే ఇందుకు ఉదాహరణ..

ప్రజాశక్తి- నాయుడుపేట: నాయుడుపేట పట్టణంలో ఈ మధ్య వీధివీధికి ఫాస్ట్ ఫుడ్స్ సెంటర్ల పుట్టగొడుగుల్లా పుట్టు కొస్తున్నాయి. ఆ దుకాణాలలో వాడే నూనెలు, మాంసలతో సహా అన్నీ కల్తీమయమై పోతు న్నాయి. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించు కునేప్పటికే నెలలు గడిచి పోతున్నాయి. స్పందించి వచ్చినా నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. బాధితులకు ఏమాత్రం న్యాయం అందే పరిస్థితి కనిపించడంలేదు. నాయుడుపేటలో రెండు నెలలు క్రితం ఒక కుటుంబ సభ్యులు పాత బస్టాండ్ సెంటర్లోని సనా బిరియాని సెంటర్‌లో బిరియాని తిన్నారు. అది నిల్వ ఉంచిన మృతి చెందిన బర్రె మాంసంతో తయారు చేసిన బిరియాని కావడంతో వారు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారు. ఈ విషయమై బాధితులు ఉమ్మడి నెల్లూరు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారాలకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీనిపై రెండు నెలలు తరువాత స్పందించిన ఉమ్మడి నెల్లూరు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు తిరుపతి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి నర్మదను విచారణ చేయాలని ఆదేశించారు.

గురువారం విచారణ నిమిత్తం విచ్చే సిన సదరు అధికారి నర్మద బాధితులకు గాని, మీడియాకు గాని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అది కూడా కేవలం పది నిమిషాలలోనే బిరియాని సెంటర్ లో తూతూమంత్రంగా తనిఖీలు చేసి అధికార పార్టీ చోట నేతలతో సంప్ర దింపులు చేసి హుటహుటిన వెలుతూ మొక్కు బడిగా బాధితులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి ఎలాంటి విచారణ జరిపారన్న సమాచారం కూడా ఇవ్వలేదు. ఇలాంటి పరిస్థితు ల్లో వినియో గదారులకు ఎలాంటి న్యాయం అందిస్తారో తెలియడం లేదని పలువురు సందే హం వ్యక్తం చేస్తున్నారు. దీంతో కల్తీ ఆహారంపై తమకు ఎలాంటి న్యాయం అందలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఒక్క ఫుడ్ సేఫ్టీ విషయంలోనే కాదు.. నాయుడు పేటలో అధికారుల సహకారంతో వ్యాపారస్తులైతే, అక్రమంగా మట్టి, ఇసుక, ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న వారు విచ్చల విడిగా రెచ్చిపోతున్నారు. మరికొన్ని డిపార్టుమెంట్లలో రెగ్యులర్ అధికారులు లేక ఇన్‌ఛార్జి అధికారులు సరిగా రాక ఆయా డిపార్టుమెంట్లు ఉన్నాయన్న విషయం కూడా జనాలు మరిచిపోతున్నారు. అధికారులు సరిగా పట్టించుకోకపోవడంతో కొన్ని షాపులలో ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక ధరలకు వస్తువులను

విక్రయిస్తూ ప్రజల్ని జలగల్లా పీడిస్తూ దోచుకుంటున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే 'మా ఇష్టాను సారం అమ్ముతాం.. మీకు ఇష్టమైతే కొనండి.. లేదా వెళ్లండి..' అంటూ బెదిరి స్తున్నారు. పిల్లలు తాగే పాల దగ్గర్నుంచి ప్రతి వస్తువు వారి ఇష్టానికి ధనార్జన ఒక్కటే ధ్యేయంగా వ్యాపారాలు సాగిస్తున్నారు. వీటి వల్ల పేద ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారు. అధికారులు వీటిని క్షుణ్ణంగా పరిశీలించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

గూడూరు, ఎస్.పేట, సత్యవేడులలో ఎపిడబ్ల్యుజెఎఫ్ కమిటీలు ఏర్పాటు

ప్రజాశక్తి - నాయుడుపేట, బిఎన్ కండ్రిగ: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నియోజకవర్గ నూతన కమిటీలు గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడులలో శుక్రవారం ఏర్పాటయ్యాయి. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వళిగళం గోపి, జిల్లా అధ్యక్షులు శ్రీధర్, కోశాధికారి జె.తులసీరామ్ పర్యవేక్షణలో కమిటీల ఎంపిక జరిగింది. నాయుడుపేటలో జరిగిన కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ యూనియన్ అధ్యక్షునిగా దొరవారిసత్రం విలేకరి బందెల ఉదయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా నాయుడుపేట విలేకరి దారా అరుణ్, కోశాధికారిగా ఓజిలి విలేకరి ఎస్‌కె రఫీని ఎంపిక చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడాలని, యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జర్నలిస్టుల హౌస్‌సైట్లు, హెల్త్‌కార్డులు, పిల్లల చదువులకు సంబంధించి యూనియన్ ముందు పీఠిన పోరాడుతోందన్నారు. అక్రమంగా

గూడూరులో

జర్నలిస్టులపై జరిగే దాడులను ఎదుర్కోవాలన్నారు.

సత్యవేడు నియోజకవర్గం అధ్యక్షులుగా బి.వేణు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బి.వేణు మాట్లాడుతూ ఫెడరేషన్ అధ్యక్షునిగా తనపై నాయకులు నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా ముందుండి బాధ్యతగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల విలేకరులు హాజరై వేణును శాలువాతో సత్కరించారు.

గూడూరులో అధ్యక్షులుగా వంజివాక మోహన్, వైస్‌ప్రెసిడెంట్‌గా ఉమ్మడి శశిధర్, డివిజన్ కమిటీ మెంబర్‌గా నెల్లిపూడి బాబు, ప్రధాన కార్యదర్శిగా పిట్టి రాజేంద్ర, ట్రెజరర్‌గా ముత్యాలయ్య, సంయుక్త కార్యదర్శిగా తిరుమల శెట్టి నారాయణలను ఎంపిక చేశారు.

గెలిపిస్తే ప్రగతి పథంలో నడిపిస్తాం: పులివర్తి వినీల్

ప్రజాశక్తి-రామచంద్రాపురం: గెలిపిస్తే ప్రగతి పథంలో నడిపిస్తానని పులివర్త వినీల్ చంద్రగిరి నియోజకవర్గంలో టిడిపిని గెలిపించండి ప్రతిపల్లెను ప్రగతి పథంలో నడిపిస్తామని టిడిపి యువ నాయకుడు పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. శుక్రవారం మండలంలోని అనుప్పల్లి పంచాయతీలోని బొప్పరాజు పల్లి, బీరమాకులకండ్రిగ , నూతిగుంటపల్లి, నెమళ్ల గుంటపల్లి, గ్రామాలలో మండలపార్టీ ఆధ్వర్యంలో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేనిఫెస్టో, కరపత్రాలులతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 26 మందికి వినీల్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మేకల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, జిల్లా అధికార ప్రతినిధి చినబాబు,మాజీ ఎంపీపీ బిందుమాధవి, మునిరత్నం నాయుడు, విజయకుమార్ రెడ్డి, కానాల ప్రసాద్ రెడ్డి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి బీగాల అరుణ, మండల టిడిపి నాయకులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

6న 'రా కదిలిరా' బహిరంగ సభ

-విజయవంతం చేయాలని గాలి భానుప్రకాష్ పిలుపు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఈనెల 6వ తేదీ జిడి నెల్లూరులో జరిగే నారా చంద్రబాబు నాయుడు 'రా..కదలి రా..' బహిరంగ సభను విజయవంతం చేయాలని నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పిలుపునిచ్చారు. స్థానిక జిడిఆర్ కళ్యాణ మండపంలో జరిగిన సన్నాహక సమావేశంలో గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ పుత్తూరు పట్టణంలోని ప్రతి వార్డు నుంచి, రూరల్ మండలంలోని ప్రతి పంచాయతీ నుంచి కనీసం వంద మందికి తగ్గకుండా ప్రజలు ఈ కార్యక్రమానికి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాకదలిరా నియోజకవర్గ పరిశీలకులు, మదనపల్లి మాజీ

ఎమ్మెల్యే షాజహాన్ బాషా, పుత్తూరు రూరల్ మండల పరిధిలో కన్నయ్య నాయుడు, పుత్తూరు పట్టణ, రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు జి.జీవరత్నం నాయుడు, డి రవికుమార్ ప్రధాన కార్యదర్శులు ఎన్ఎన్ ధనపాల్, ఏ.బాలాజీ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య, జిల్లా అధికార ప్రతినిధి చినబాబు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, పుత్తూరు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్లు డి ఎస్ గణేష్, ఏ.ఆనంద్, ఎస్. ప్రతాప్ రాజు పాల్గొన్నారు.

'లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం'

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు లయన్స్ క్లబ్ జిల్లాలోని సీనియర్ క్లబ్ అని 56 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని లయన్స్ క్లబ్ గవర్నర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు మండల పరిధిలోని విందూరులో హైస్కూల్ పిల్లలకు స్పోర్ట్స్ సామగ్రి , స్కూలుకు బ్యాటరీ, విందూరు కాలనీ పేదలకు దుప్పట్లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. గూడూరు సరస్వతి శిశు మందిరంలో పేదలకు ఫల సరుకులు, గిరిజనులకు చీరలు, కుట్టు పేద మహిళకు కుట్టు మిషను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్లబ్ సేవలు అభినందనీయం అన్నారు. లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ , గూడూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్ రవిచంద్ర, క్లబ్ సెక్రటరీ కే శివయ్య ,ట్రెజరర్ పి వీరేంద్రనాథ్ ,జోన్ చైర్మన్ గురునాథం, సోమిశెట్టి చెంచురామయ్య, మురళి రెడ్డి, రామ్మోహన్ రావు , రూపేష్ రెడ్డి, రమణయ్య పంచాయతీరాజ్ డిఇ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏర్పాటులో యువతే కీలకం: మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటులో యువత అత్యధిక ప్రాధాన్యత కలిగి ఉంటారని, అలాంటి యువత టిడిపి వైపు మొగ్గుచూపడం శుభపరిణామం అని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాయాబజార్‌కు చెందిన సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో యువకులు టిడిపిలో చేరారు. పట్టణంలోని గమళ్ళపాళెం టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సమక్షంలో మాయా బజాంకు చెందిన యువత టిడిపిలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వాలను నిలపాలన్నా, కూలదోయాలన్నా.. యువత చేతిలో ఉంటుం దన్నారు. అలాంటి యువత పెద్ద సంఖ్యలో టిడిపిలో చేరడం ఆనందంగా వుందన్నారు. అధికారంలో కొచ్చినతరువాత యువతకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్

మానవ సేవయే మాధవ సేవ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ మఠం, పుత్తూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం సమిష్టి సహకారంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు శుక్రవారం పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు. విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భాస్కర్ రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రామకృష్ణ మఠం విశ్రాంత ఉద్యోగుల సంఘం సహకారంతో పేదలకు సహాయం అందిస్తున్నామని ఈ కార్యక్రమంలో రామకృష్ణ మఠం కార్యదర్శి కటారి ముని కృష్ణయ్య, విశ్రాంత సంఘం , సభ్యులు కృపావరమ్మ యుగంధర్ రాజు, రవిశంకర్, కుప్పయ్య, రామమూర్తి రాజు, వైద్యులు డాక్టర్ కృష్ణ కాంత్, డాక్టర్ పల్లవి, హెడ్ నర్సు దిల్ షాద్ పాల్గొన్నారు.

రేణిగుంట :క్యారేజీ రిపేర్ షాప్ లోని బృందావనం పార్కులో స్వామి వివేకానంద జయంతిని ఆ కమిటీ సభ్యులు డి. నాగరాజు, విజయ శేఖర్ రెడ్డి,సీనప్ప, సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ దేవ సహాయం వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల ముఖ్య నాయకులు మునయ్య, సురేందర్ రెడ్డి, మల్లికార్జున, గణేష్ రెడ్డి, అసోసియేషన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి: టిడిపి

ప్రజాశక్తి- చిట్టమూరు: చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చిట్టమూరు మండల టిడిపి కన్వీనర్ గణపతి కిషోర్ నాయుడు అన్నారు. 'బాబు ష్యూరిటీ– భవిష్యత్తు గ్యారంటీ'లో భాగంగా మండల నాయకులతో కలిసి మండల పరిధిలోని బురదగల్లి కొత్తపాలెంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు శివ కోటిరెడ్డి, మాజీ జెడ్పిటిసి జి చిన్నారావు, మారం రెడ్డి జనార్ధన్ రెడ్డి, అరవపాలెం సర్పంచ్ రాజేష్ రెడ్డి, చెంచు రామాచారి, కె మణి నరేష్ రెడ్డి, ఎర్రబోతు సుబ్రహ్మణ్యం, బల్లి ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా: పులివర్తి నాని

ప్రజాశక్తి-పాకాల: వచ్చే ఎన్నికల్లో తనకు ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని, బీసీలు వేసిన పునాదులపై టిడిపి నిలబడిందని ఆ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం 'జయహో బిసి సభ' నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీ ఊట్లవారిపల్లి వద్ద జయహో బిసి సభను బిసి నాయకుల సమక్షంలో ఆ పార్టీ మండల నాయకులు, జనసేన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బీసీలు వేసిన పునాదులపై నిలబడ్డ పార్టీ టిడిపి అని, దామరచెరువులో మహిళలకు ఉపాధి కోసం గార్మెంట్ ఫ్యాక్టరీ, కోల్డ్ స్టోరేజ్ నెలకొల్పుతానని, దామలచెరువు నుండి పాకాలకు సప్లై ఛానల్ తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. పాకాల చుట్టుపక్కల రోడ్ల అభివృద్ధి, పాకాల రైల్వే జంక్షన్ అభివృద్ధికి అధికారం చేపట్టిన ఒక సంవత్సరంలోపే కృషి చేస్తానని తెలిపారు. బీసీ , మైనార్టీ , జనసేన నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో భారీ మార్పు రాబోతోందని, నాని విజయానికి ఐక మత్యంతో బీసీలందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు బిసి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చంద్రగిరి టిడిపి అభ్యర్థి

వైసీపీని గెలిపించడానికి కలెక్టర్ వచ్చారా?

ఎమ్మెల్యే ఇంటికి కలెక్టర్ వెళ్లడంపై టిడిపి విమర్శ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కలెక్టర్ లక్ష్మీ షా తిరుపతి జిల్లా కలెక్టర్‌గా వచ్చారా? లేదా వైసిపిని గెలిపించడానికి వచ్చారా?' అని టిడిపి తిరుపతి పట్టణ అధ్యక్షులు వట్టికుంట శంకరనారాయణ ప్రశ్నించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాకు రెండవ కలెక్టర్ గా నియమితులైన లక్ష్మిషా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఇంటికి స్వయంగా వెళ్లి కలవడం పట్ల కలెక్టర్ తన కింది స్థాయి సిబ్బందికి ఏమి సంకేతాలు ఇస్తున్నారన్నారు. ఆదర్శప్రాయంగా ఉండాల్సిన జిల్లా ఉన్నత అధికారి ఇలా చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రజల గ్రహించాలన్నారు. వెంటనే దీనిపై కలెక్టర్ స్పందించాలన్నారు. కలెక్టర్ లక్ష్మి షాను కేంద్ర ఎన్నికల సంఘం రీ కాల్ చేసి ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలన్నారు. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో బదిలీలు చూస్తుంటే వైసీపీకి అనుకూలంగానే జరుగుతున్నాయని స్పష్టంగా అర్థం అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజేంద్ర, ప్రసాద్, స్రవంతి, చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.



ఆధారాలు చూపుతున్న టిడిపి నాయకులు

క్రైం న్యూస్

అనంతపురంలో మహిళ మిస్సింగ్

కారు చోరీ కేసు దర్యాప్తుతో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): కారు చోరీ కేసులో దర్యాప్తు చేపట్టిన చంద్రగిరి పోలీసులకు అనంతపురంలో నమోదైన మహిళ మిస్సింగ్ కేసులో నిందితులు దొరికారు. శుక్రవారం డిఎస్పి డాక్టర్ టి డి యశ్వంత్ ఆ వివరాలు వెల్లడించారు. చంద్రగిరి మండలంలో కారు చోరీ కేసు సీఐ రాజశేఖర్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు దర్యాప్తులో భాగంగా గురువారం తిరుపతి రూరల్ మండలం సి మల్లవరం క్రాసు వద్ద గండవరం అప్పారావు అతనికి సహకరించిన సురేష్, శ్రీకాంతులను అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. తమ విచారణలో నిందితులు సురేంద్ర నాథ్ రెడ్డి. వద్ద గండవరం అప్పారావు కలిసి ఈ పని చేసినట్లు తెలిపారు. అనంతపురంలో ఉన్న సమయంలో సురేంద్ర నాథ్ రెడ్డి తాడిపత్రికి చెందిన జయమ్మతో సహజీవనం చేసినట్లు తెలిపారు ఈ క్రమంలో వీరికి ఒక కుమారుడు కలిగినట్లు తెలిపారు. అక్కడి వరకు అంతా సవ్యంగానే సాగినప్పటికీ సురేంద్ర నాథ్ రెడ్డి మరో వివాహం చేసుకొని చంద్రగిరి మండలం బుచ్చినాయుడు పల్లి లో బర్రెలు, పొట్టేళ్లు, నాటు కోళ్ల ఫామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జయమ్మతో తనకు కలిగిన కుమారుడు చరణ్ కుమార్ రెడ్డిని బలవంతంగా తీసుకురావడంతో పెళ్లి విషయం తెలుసుకున్న జయమ్మ ఇక్కడికి వచ్చి తన కుమారుని తనకు ఇవ్వాలని పలుమార్లు గొడవ పడిందని తెలిపారు. గత ఏడాది మే 25న జయమ్మ కోళ్ల ఫామ్ వద్దకు వచ్చి గొడవ చేస్తుండగా తన వద్ద పనిచేస్తున్న ఓబులేష్ తో కలిసి ఆమె తలపై బలంగా కొట్టడంతో ఆమె చనిపోయింది. అదే రోజు రాత్రి నరేంద్రనాథ్ రెడ్డి, ఓబులేసు, అప్పారావు, రఘుపతి రాజులు కారులో మృతదేహాన్ని తీసుకొని అన్నమయ్య జిల్లా రాజంపేట సమీపంలోని చేయూరి చెరువు వద్ద వంకలో పాతిపెట్టారు. ఈ మేరకు విచారణలో వెల్లడించిన సమాచారంతో మృతదేహాన్ని వెలికి తీసినట్లు తెలిపారు నరేంద్ర నాథ్ రెడ్డి తనకు ఐదు లక్షలు ఇస్తానని చేసినట్లు నిందితులు అంగీకరించారని తెలిపారు. పారిపోయిన నిందితుల కోసం గాలిస్తుండగా లభించిన సమాచారంతో గురువారం కళ్యాణ్ మలుపు వద్ద సురేంద్రనాథ్ రెడ్డి ఓబులేసులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ డాక్టర్ టిడి యశ్వంత్ వెల్లడించారు. కేసును సమర్థవంతంగా ఛేదించిన పోలీసు బృందంలోని డిఎస్పి సిఐతోపాటు హెడ్ కానిస్టేబుల్, సిబ్బందిని ఎస్‌పి అభినందించి రివార్డులు ప్రకటించారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం రూరల్ మండలం నేసనూరు గ్రామ పంచాయతీ ప్రజలకు గ్రామ సర్పంచ్ ఎం గోవిందస్వామి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించి వారికి కావలసిన మందులు అందించారు. భోజన వసతి కల్పించారు. మెరుగైన వైద్యం అడిగిన వారిని తిరుపతికి పంపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జి సుజాత, డాక్టర్ ఏఆర్ చైతన్య, వైద్య బృందం, మండల అధికారులు , సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వృత్తి విద్యలోనూ రాణించాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : విద్యార్థులు సాధారణ విద్యతో పాటు వృత్తి విద్యా కోర్సుల్లోనూ రాణించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ వృత్తి విద్య శిక్షకులు ఏ అనిల్ కుమార్ అన్నారు. పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ సమీపంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, వృత్తి విద్య శిక్షకులు కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలి: ఎంఇవో

ప్రజాశక్తి -దొరవారిసత్రం: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో విద్యా ప్రమాణాల మెరుగుకు కృషిచేయాలని దొరవారిసత్రం మండల ఎంఈఓ2 కృష్ణయ్య ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన శుక్రవారం మండల పరిధిలోని నెమలి మిట్ట అగ్రహారం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం, విద్యార్థుల హాజరు పట్టిక, ఆహార పదార్థాల స్టాక్ రిజిస్టర్, పలు రికార్డులను, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు, కే. శ్రీనివాసులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రామదాసు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనాన్ని రెండవ మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధు మళ్లీ గెలిస్తే బీసీలకు న్యాయం: వైసిపి

ప్రజాశక్తి -ఏర్పేడు: బీసీలకు ఎంతో కొంత న్యాయం జరుగుతోందని వైసిపి ద్వారానే అని ఏపీ బిసి సంఘం అధ్యక్షతన వడ్ల తంగళ్ బాలాజీ రెడ్డి పేర్కొన్నా రు. సందర్శించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సభను మాట్లాడుతూ నియోజకవర్గంలో మధుసూదన్ రెడ్డిని ఏకమై గెలి పించు కోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రత్నంరెడ్డి, సర్పంచ్ రాజేశ్వరి, నాగమణి, వేలాయుధం, మల్లికార్జున్, సుబ్రహ్మణ్యం, గెరటారెడ్డి, వెంకటేష్, సుబ్రహ్మణ్యం రెడ్డి, ముని రెడ్డి, గోవర్ధన్, వెంకట సుబ్బమ్మ పాల్గొన్నారు.

విద్యాభ్యాసంపై క్షుణ్ణమైన అవగాహన ఉండాలి: ఎంఇవో

ప్రజాశక్తి -కోట : ప్రతి విద్యార్థి విద్యాభ్యాసం పై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని కోట ఎంఈఓ దారా.మస్తానయ్య అన్నారు. శుక్రవారం కోట మండలంలోని మద్దాలి,మద్దాలి కండ్రిగలోని మండల ప్రజా పరిషత్ స్కూల్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు విద్యాభ్యాసంపై పలు ప్రశ్నలపై ఆరా తీశారు. విద్యార్థులకు విద్యాభ్యాసం పై పలు రకాల సూచనలు సలహాలు అందించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆ పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటయ్య, శ్రీదేవి పాల్గొన్నారు.

కోట ఎంపీడీవోగా శంకరయ్య

ప్రజాశక్తి -కోట : కోట ఎంపీడీవో కార్యాలయాలంలో ఎమ్.శంకరయ్య నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఎంపీడీవో గా ఉన్న భవానీని చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నూతనంగా విచ్చేసిన ఎమ్.శంకరయ్య కోట ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు.మండలంలోని ప్రజలందరూ తమకు సహకరించాలని కోరారు.

డీఎస్పీ మురళీధర్ విలువైన సేవలందించారు: ఎస్‌పి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషాచలం అడవుల నుండి ఎర్రచందనం అక్రమంగా తరలిపోకుండా టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఎనలేని సేవలు చేస్తున్నారని, డీఎస్పీ మురళీధర్ టాస్క్ ఫోర్స్ కు బదిలీపై వచ్చి ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయడంలో చక్కగా పనిచేశారని టాస్క్ ఫోర్స్ ఎస్పి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయ ఆవరణలో డీఎస్పీ మురళీధర్ బదిలీ సందర్భంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచుబాబు, ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, కృపానంద, చిరంజీవులు సీఐలు శ్రీనివాస్, సురేష్ కుమార్, ఏసీఎఫ్ శ్రీనివాసరావు, అడ్మిన్ ఆఫీసర్ రవిశంకర్, తిరుపతి, రైల్వే కోడూరు, కడప ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక 14 వ వార్డు లో ఎన్జీవో కాలనీలో రూ.12 లక్షలతో మంజూరైన సిసి రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎంఎన్ రెడ్డి డిఈలు, ఏఇలు కలసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ డి జయప్రకాష్, ఏఇ, కాంట్రాక్టర్ సలీం, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.